

హరిబాబురెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

కూసుమంచి, అక్టోబర్ 5: పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురానికి చెందిన సీనియర్ నాయకులు మామిళ్ల హరిబాబురెడ్డి, అనుముల గోవర్ధన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన వీరికి ఎమ్మెల్యే కందాళ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అలాగే, కూసుమంచిలోని యూత్ సభ్యులు కూడా ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, వరప్రసాద్, గూడ సంజీవరెడ్డి, ఇంటూరి శేఖర్, ఆసీఫ్, కొక్కిరేణి సీతారాములు, రవీందర్‌రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జలగంనగర్ పాఠశాలలో 'సీఎం బ్రేక్ ఫాస్ట్'

ఖమ్మం రూరల్, అక్టోబర్ 5: మండల కేంద్రంలోని జలగంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఉదయం 9గంటలకు ప్రారంభించనున్నట్లు ఎంఈవో శ్యాంసన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున ఐదు పాఠశాలల్లో శుక్రవారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుండగా.. పాలేరు నియోజకవర్గంలో జలగంనగర్ పాఠశాల ఎంపికైనట్లు చెప్పారు. ఈ పాఠశాల ఎంపిక పట్ల ఎంపీపీ బెల్లం ఉమ, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ హర్షం చేశారు.

## రాష్ట్రస్థాయిలో మధిర భరత్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

మధిర టౌన్, అక్టోబర్ 5: భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తూ స్థానిక భరత్ విద్యాసంస్థల విద్యార్థులు నిర్వహించిన స్కిట్ (లఘునాటిక) రాష్ట్రస్థాయికు ఎంపికైంది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని టెక్ మహేంద్రా లెర్నింగ్ వరల్డ్ సెమినార్ హాలోల సెంట్రల్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్‌రాజ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించగా మధిర భరత్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యాసంస్థల అధినేత శీలం విద్యాలతవెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్‌రెడ్డి, స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'అభివృద్ధి పథంలో తిరుమలాయపాలెం సొసైటీ'

తిరుమలాయపాలెం, అక్టోబర్ 5: తెలంగాణ ప్రభుత్వం, ఎమ్మెల్యే కందాళ సహకారంతో తిరుమలాయపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం (పీఏసీఎస్) అభివృద్ధి పథంలో కొనసాగుతోందని సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. సొసైటీ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, పూర్తిగా అర్థరహితమని అన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాల ఆరోపణల మేరకు పత్రికల్లో తప్పుడు కథనాలు వస్తున్నాయన్నారు. సీఈవో శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## 'ప్రతిభగల విద్యార్థులకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం'

మధిర రూరల్, అక్టోబర్ 5: ప్రతిభగల విద్యార్థులకు దాతల ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని మాటూరు హైస్కూల్ హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి అన్నారు. మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలకు చెందిన 30 మంది ప్రతిభగల విద్యార్థులకు మధిర పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త వెలివెల శ్రీధర్ గురువారం వస్త్రదానం చేశారు. ఉపాధ్యాయులు దీవి సాయికృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, చేడే సునీత తదితరులు పాల్గొన్నారు.

## 'విద్యార్థుల ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి'

నేలకొండపల్లి, అక్టోబర్ 5: కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రవర్తనపై వారి తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణశాస్త్రి సూచించారు. నేలకొండపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా, ఈవ్ టీజింగ్‌లకు పాల్పడకుండా చూడాలని సూచించారు.

## జుజ్జల్‌రావుపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కూసుమంచి రూరల్, అక్టోబర్ 5: మండలంలోని జుజ్జల్‌రావుపేట గ్రామ పంచాయతీలోని 8, 9 వార్డుల్లో రూ.15 లక్షలతో చేపట్టనున్న మూడు సీసీ రోడ్ల పనులను సర్పంచ్ మందడి పద్మవెంకటరెడ్డి గురువారం ప్రారంభించారు. సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డికి సర్పంచ్ పద్మ, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ పడిశాల వెంకటమ్మ, బీఆర్ఎస్ నాయకుడు బక్కతట్ల ఉపేందర్, మైసయ్య, పంచాయతీ కార్యదర్శి సహజ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం: ఎస్ఐ రఫీ

మధిర రూరల్, అక్టోబర్ 5: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎస్ఐ రఫీ స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా గురువారం తన సిబ్బందితో కలిసి బాల్య వివాహాల నిషేధంలో అవగాహనకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. బాల్య వివాహ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

# పేద కుటుంబాల్లో 'ఆణిముత్యాలు'

- కానిస్టేబుల్ ఉద్యోగాలకు అధిక మంది అభ్యర్థుల ఎంపిక
- పాలేరు, మధిర నియోజకవర్గాల్లో వెల్లువెత్తిన ఆనందం

తిరుమలాయపాలెం/ నేలకొండపల్లి/ కూసుమంచి రూరల్/ చింతకాని, అక్టోబర్ 5: పేద కుటుంబాల్లో ఆణిముత్యాలు మెరిశాయి. తల్లిదండ్రుల కష్టాలను దగ్గరుంచి చూసిన వారంతా తాము ఎలాగైనా ప్రభుత్వోద్యోగాలు సాధించాలని సంకల్పించుకున్నారు. తమ తల్లిదండ్రులకు కష్టాలను తొలగించాలని, తమ చదువుకు, వారికి కష్టాలకు సార్థకత చేకూర్చాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఫిజికల్ ఈవెంట్లతోపాటు రాత పరీక్షల్లోనూ వెనుదిరిగి చూడకుండా ఉండేందుకు రేయింబవళ్లు కష్టించారు. చివరికి వారి ఆశయాలను, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చారు. తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రకటించిన కానిస్టేబుల్ ఎంపికల్లో పాలేరు, మధిర నియోజకవర్గాల్లోని అనేక మంది కుటుంబాలకు చెందిన అభ్యర్థులు ఎంపికయ్యారు. ఇందులో మహిళా అభ్యర్థులు కూడా అధికమంది ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లోని వివిధ విభాగాల్లో ఉద్యోగాలకు ఎంపికైన వారిలో తిరుమలాయపాలెం నుంచి ఊహిక, కట్టోజు మోహనాచారి, పప్పుల రాజశేఖర్, నేలమర్రి ఉదయ్‌కుమార్, కొత్తపల్లి మహేశ్ ఉన్నారు. వీరిని స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి గురువారం సన్మానించారు. నేలకొండపల్లి మండలం నుంచి బొమ్మ గోపి, కూసుమంచి మండల నుంచి నరేశ్‌రెడ్డి, ఎరబోలు గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు. చింతకాని మండలంలో 15 మంది ఎంపికయ్యారు.



కానిస్టేబుళ్లుగా ఎంపికైన తిరుమలాయపాలెం అభ్యర్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక 'బతుకమ్మ'

- పండుగను గొప్పగా జరుపుకోవాలన్నదే సీఎం కేసీఆర్ ధ్యేయం
- బతుకమ్మ చీరెల పంపిణీలో ప్రజాప్రతినిధులు, అధికారులు

ఖమ్మం రూరల్/ నేలకొండపల్లి/ కూసుమంచి/ బోనకల్లు, అక్టోబర్ 5: తెలంగాణ ఆత్మ గౌరవానికి బతుకమ్మ పండుగ అని ప్రతీక ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ ఆడబిడ్డలు ఈ పండుగను గొప్పగా జరుపుకోవాలన్నదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. పాలేరు, మధిర నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లో మహిళలందరికీ వారు గురువారం బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ.. పూలను పూజించే సంస్కృతి కేవలం తెలంగాణలోనే ఉందని గుర్తుచేశారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు బెల్లం ఉమ, లక్ష్మణ్‌నాయక్, మందటి సంధ్యారాణి, నంద్రా ప్రసాద్, కొట్టె వెంకట్రావ్, బేతంపుడి ప్రసాద్, భార్గవ్ పాల్గొన్నారు.



ఖమ్మం రూరల్లో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఉమ

## ఖమ్మం రూరల్లో నేడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పర్యటన

ఖమ్మం రూరల్, అక్టోబర్ 5: పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు కలిసి శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించనున్నారు. మండలంలోని పల్లెగూడెం నుంచి మంగళగూడెం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవైన డబుల్ రోడ్డు, తీర్థాల వద్ద హైలెవల్ వంతెన, చెక్‌డ్యాంల నిర్మాణాలకు వారు చేయనున్నారు. ఈ నిర్మాణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.55 కోట్ల నిధులను మంజూరు చేసింది. అయితే పనుల శంకుస్థాపనల అనంతరం తీర్థాల గ్రామంలో ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞత సభ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

చింతకాని, అక్టోబర్ 5: ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో పకడ్బందీగా అమలుచేయాలని డీఆర్‌డీఏ ఏపీడీ శిరీష సూచించారు. ఉపాధి పనుల్లో అవినీతిని సహించబోమని స్పష్టం చేశారు. చింతకాని మండలంలో గురువారం పర్యటించిన ఆమె.. ఎంపీపీ కోపూరి పూర్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈజీఎస్ 14వ సామాజిక తనిఖీలో మాట్లాడారు. 2019 డిసెంబర్ నుంచి 2022 నవంబర్ వరకు 26 గ్రామాల్లో జరిగిన ఈజీఎస్ పనుల పురోగతిని, ఆడిట్ బృందం లేవనెత్తిన అంశాలను పరిశీలించారు. రూ.12 కోట్ల ఈజీఎస్ పనులు గ్రామాల్లో జరిగాయని, మొత్తం రూ.97 వేల విలువైన సొత్తు రికవరీకు ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హనుమంతరావు, శ్రీనివాసరావు, మల్లెల రవీంద్రప్రసాద్, వేణుమాధవ్, కోటయ్య పాల్గొన్నారు.

## నేడు కల్యాణలక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరెల పంపిణీ

ఎర్రుపాలెం, అక్టోబర్ 5: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు బతుకమ్మ చీరెలను, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, బీసీ రుణాల చెక్కులను జడ్పీ, టీఎస్ సీడ్స్ చైర్మన్లు లింగాల కమల్‌రాజు, కొండబాల కోటేశ్వరరావు పంపిణీ చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి: ఎంపీపీ

కూసుమంచి, అక్టోబర్ 5: విద్యార్థులు, యువకులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రజాప్రతినిధులు, అధికారులు సూచించారు. గ్రామీణ క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పంపిన స్పోర్ట్స్ కిట్లను పాలేరు, మధిర నియోజకవర్గాల్లోని ఆయా మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సదరు యువకులు పంపిణీ చేసి మాట్లాడారు. క్రీడలను ప్రోత్సహించేందుకే ప్రతి పల్లెలోనూ క్రీడాప్రాంగణాలను నిర్మించినట్లు చెప్పారు. వీటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## 'నారీశక్తి'తో రుణాలు: యూబీఐ

తిరుమలాయపాలెం, అక్టోబర్ 5: 'యూనియన్ నారీశక్తి' పథకంతో మహిళలకు విరివిగా రుణాలు అందజేస్తున్నామని, వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) రీజినల్ హెడ్ హనుమంతరెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలం బీరోలులో గురువారం పర్యటించిన బ్యాంకు అధికారులు.. సీఎస్ఆర్ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలకు శానిటరీ పాడ్ డిస్పెన్సింగ్, ఇన్సినేటర్ మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సీఎస్ఆర్‌లో భాగంగా ఈ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న సహస్ర అనే విద్యార్థినిని ఎంపిక చేశామని, ఆమె టెన్త్ పూర్తయ్యే వరకూ విద్యా ఖర్చుల కోసం ఏటా రూ.2,000ను ఆమె ఖాతాలో జమ చేస్తామని వివరించారు. ఏజీఎం ప్రకాశ్‌బాబు, సుందర్‌కృష్ణ, మేనేజర్ అనీల్ కుమార్, సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ, ఎంపీటీసీ మాలతి పాల్గొన్నారు.



బీరోలు ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న యూనియన్ బ్యాంక్ అధికారులు


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**PLOT FOR SALE**



★Iconic Infra హైదరాబాద్ HMDA & DTCP లే అవుట్‌లో ప్లాట్లు విజయవాడ హైవే చౌటుప్పల్, సాగర్ హైవే యాచారం, శ్రీశైలం హైవేలలో. ఫోన్: 9154102338.

NT-310375

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-310380-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.